894.8132
GEN.

ఓమ్

సరస్వత్యై నమః

# భర్తృహరి నిర్వేదము

(శాంత రస నాటకము)

హరిహర కవి

VMC MAHILA VIDHYA PEETH
LIBRARY
No. 101
VISAKHAPATNAM

Drama.

[illegible]

[illegible] గ్రంథకర్త:

[illegible] ర్ల నారాయణశాస్త్రి

మొదటి ముద్రణ: 1978

ప్రతులు : 1000

ముద్రణ :

[illegible] ప్రెస్ హైదరాబాదు

వెల : 1-0-0

సర్వహక్కులు రచయితవి.

894.8132
NAR
BA

ప్రకాశకుడు :

చర్ల గణపతిశాస్త్రి

ఆర్ష విజ్ఞాన పరిషత్తు

హైదరాబాదు

హైదరాబాదు-4.

# భర్తృహరి నిర్వేదము

(మొదటి యంకము)

చ. చల్లఁదనంబునై తలను చంద్రకళన్ ద్యునదిన్ ధరింప ఆ
వ్రాల్లవు దేనివేఁడఁగని యొక్కఁడుగేని దిగంగఁ గ్రిందికిన్;
తెల్లఁగఁ ద్రావినన్ విషము చేరదు లోనికి దేని శక్తిచే
అల్ల పటిష్ఠయోగదవమార్చిన శంభునిశాంతి మేలిడున్.

(నాంద్యంతమున)

సూత్ర :- అతి విస్తరమెందుకు. త్రైలోక్యతరు బీజభూతుఁడును భగవానుఁడును భూతనాథుండునగు భైరవేశ్వరుని రథోత్సవమందు సులభులైన సామాజికులారా! సంస్కృతంబున శ్రీహరిహర ప్రణీతంబై తెనుంగున చర్ల నారాయణశాస్త్రిచేత వ్రాయఁబడిన భర్తృహరి నిర్వేదంబను శాంతరసప్రధానంబగు నాటకంబున మిమ్ము సేవింప నిచ్ఛగించుచున్నారము. కావునఁ బూజ్యులైన సభాసదులు సావధానులరై యుందురుగాక ఏష్ఠియన,

ఉ. సారెకుఁ బుట్టి గిట్టఁగను సంభవమైన విరామ సంభవన్
ఉద్ధి ప్రతిభణంబు శుద్ధి నీరసమున్ తణికంబులైన శృం
గారములోనుగా రసనికాయ ముదుండిన నుండుఁగాక వి
శ్రాంత సుఖంబు నశ్వరము శాంతరసం లోకఁతే భరంబగున్

కనుక నా కార్యము విడిచి ప్రయోగము నడపుదును. (తెరవంకఁ జూచి) ఆర్యులారా! ఆటురమ్ము. ఇటురమ్ము.

(ప్రవేశించి)

నటి :- అయ్యా! ఇదిగో వచ్చితిని.

సూత్ర :- (కనుంగొని) ఆర్యురాలా! ఏమి? విచారగ్రస్తురాలవలె నగపడుచున్నావు.

నటి :- చాలకాలమునుండి నీవు కనబడుటలేదని విచారించుచున్నాను.

సూత్ర :- ఆర్యురాలా! ఎవరో జ్యోతిషికులొకరు ప్రతికూలంబొకటి యొదవంగింపం దత్పాంతికయి కర్మలుసేయ బ్రాహ్మణుల ననుకూలింపం దలంచి వారు చేయు శాంతికర్మలు ముగియుదనుక నాలసింపవలసె.

నటి :- అదియైనదా?

సూత్ర :- ఆ. అయినది.

కం. శాంతిక విధులం జేసిన
యంతన చనుదెంచితిని దృఢంతికపునక్
యింతి! యీ కర్తృహారి స్వ
శాంతయయిన భానుమతి సకాశమున కటుల్

(అని యిద్దఱు వెడలిరి.)

(తరువాత నవ్వుచ యేతెంచిన రాజును సవ్యవస్థిత చిత్తురాలగు భానుమతియు వైతవానుగుణంబైన పరివారముతోం బ్రవేశింతురు.)

రాజు :- (చూచి) ఈమె నిజముగా నిట్లు చింతిల్లుచుండును.

చ. ఇతని మనంబు మోదమునయిన్ రమియింపదు, కన్గొనందు వేం
టతటియు; నింతదాఁక ననుధ్యాయని పీనికి నింత గోష్ఠి సం
గతి వదియింపనేల తెలికాంద్ర యెడాటమునన్; హరించె నె
వ్వతెయొ విశేషరూపవతి వానిహృదిన్ దనసేర్పు కాంపునన్.

(సాక్షేపముగా)

కం. చిరకాల విస్మృతంబగు
పరిహాసము, మఱియు సుధ్ధృతంబగు భ్రూవ
ల్లరులుగల యీమె మొగ మాం
తరమును విరతధిక దుఃఖతంబుగఁ దెలుపున్.

(సమీపించి) ప్రేయసీ! వ్యాకుల హృదయవువలెఁ గనుపట్టుచున్నా
వేమి?

కం. అతత భవదీయ గుణ
వ్రాతమునం బ్రీతుఁడనయి బహుకాలముగాఁ
బ్రీతుఁడనోతె ననుచరుఁడ
నైతిం బ్రియురాల! దుఃఖమందఁగనేలా!

(అని కౌఁగిలింపఁబోవును.)

భానుమతి :- ఆర్యపుత్రునికి నే మనుసరింపఁదగిన దారము
కాను.

రాజు :- అట్లనుటఁ అనికేమి?

గీ. ఈవు కాదిది యెటి ప్రియా! యింట నిధివి
నిఖిల కళ్యాణ కల్లోలినివి కులాన
గాత్రమున స్వచ్ఛకర్పూర గంధ లతవు
కనుల కమృతవర్తివి, కయ్యఁ గల్పలతవు.

మఱియును.

చ. వికృతముగాఁ గనంబడును వెన్నెల నీ తెగిఁగన్న నాదు చూ
డ్కికి; భవదంగసంగమము కేవల మానెలతాలతాలు ఘో
రకరము; నీవచశ్శ్రుతిఁ బలోకే సుధ గ్రోలుచు; నాకు గొప్పదే
సుకృత శతంబునం బడయఁ జూచెడి విష్ణుపురంబు దీరికిన్.

భానుమతి :- ఆర్యపుత్రా! ఇవి యన్నియు బొంకులే. అటు కాని పక్షమున నిర్దయుండవై నేటి కచోట నింతతడవు గడపనేల? ఆర్యపుత్రుఁడు "నా జీవితము తుదముట్టినఁ దప వియోగమును సహింపనేరదు." అని యంటుండెఁడే (అని యేడ్చును.)

రాజు :- దేవీ! ఊరడిల్లుము. ఊరడిల్లుము. లోకానికోత్కృష్టి శ్రేత్రో చేత నవిమర్శంబుగాఁ జూపఁబడిన దైవప్రాతికూల్యంబును శాంతింపఁ జేయుకొఱకు భాగీరథీతీరంబున కేగి యచ్చట బ్రాహ్మణ పరతంత్రత్వంబున నుంటిని గాని నిర్దయత్వంబునఁ గాదుసుమీ. చూడుము.

మ. మదిరాక్షి! తన కష్టకాలోకటి సంప్రాప్తంబుగాకున్నచో
హృదయాహ్లాదకరంబుగా హిమకరుండేలో కళాశ్లేషనా
హ్లాదమున్ జూపక యుండుఁ గై రవిణికెంతే కష్టుఁడై యుండి;
యూర్వుఁడగునే గా విధివై పరీత్యమునఁ బట్టింబైన కష్టంబులన్.

భానుమతి :- ఆర్యపుత్రా! కైరవిణి మగని నెడఁబాసియుఁ గనులు మూసికొని దినములు గడుపుకొనుచుండుట దాని మఱియొక విధమైన యనురాగమునకుఁ దగియేయున్నది. భోటి అట్లననేల? నావలెనే బ్రహ్మణఁ బ్రియదర్శనంబు గలుగునకొఱ కాశచేతనే జీవించియున్నది.

రాజు :- అవును, ఇది యథార్థమే.

చ. తలచుగ విప్రయోగమునఁ దామరసాక్షులు దావవహ్నియం
తరమున నాళపట్టు వల్లనన్ గ్గొప్పప్రాణములతోఁ ద్రోచియుం
దురు సమయంబ; ఇట్లౌను రవితో శశిరేఖాపి యున్నుండతో నిరం
తరము బద్దునుల్ విడిచినన్ శశి యున్న విలె కుముద్వతుల్.

(తెరలో వాద్యములు శ్రవ్యములు కలకలముతోఁ గూడ వినఁబడుచుండును. ఇరువురును గవాక్షమార్గమునఁ జూచుచున్నారు.)

రాజు :- (ఆశ్చర్యముతో) దేవీ! నీవు గెలిచితివి. ఈమె విరహాగ్నిని సహింపలేక తాను భర్తతో పాటు చితానలము నరోహింపఁ దలఁచి యేగుచుఁ బతివ్రతల ప్రేమము నింతింతనరాని ఘనత కెక్కించుచున్నది. సెబాసు!

చ. అతి సుకుమార పుష్పశయనాశ్రితిఁగాంచు శ్మశానవహ్నియా
పితృవనవీథి పోఁ ద్రోసమున్ పేతశిఖాచయమూర్తి చందనా
యితమగుఁ గ్రూరుఁడై నయమునుఁ దేని స్మరుండగుఁ బత్త్రమై పతి
వ్రతలగు స్త్రీలుఁగల్గు ననురాగమహత్త్వము దేమి చెప్పుదున్.

భానుమతి :- ఆర్యపుత్రా! మీరు తలఁచిన ప్రకారమనట్టి విరహానలమును విడిచి చితానలమును అపేక్షించుచున్నారు. కావున వీరల యీ ప్రయత్నంబును ప్రణయమునకుఁ దగనిదే.

రాజు :- (తనలో) ఔరా! యీమె విశ్వాసము చాలదూరము దాఁక పోయినదే. అట్లనుకొనవేల? ఆహా యిది మోసము.

కం. గరితలు పత్నిత్వము మాయను
టురులని యువిదలు యటుంచు నొక్కతి వచియిం
తురుగాదో కొంటెగరువలు
తరుణులు తారామున్నట్లు దగిలి కలఁచుటన్,

(ప్రకాశముగా) దేవీ! నీ నిశ్చయ మెటులుంటిది.

భానుమతి :- నిన్నెడఁబాయఁగూడని నా చిత్తంబునకు ఇంక వేఱు నిశ్చయమేమున్నది?

రాజు :- (తనలో) ఇది తెలిసికోవలసినదే. సరే యుపాయము తోఁచినది. ప్రస్తుతమైన వేఁట యున్నదికదా. (ప్రకాశముగా) దేవీ! చాలనాళ్ళనుండి వేఁటకై యుద్యుక్తులైన సైనికులు నా కొఱకుఁ గనిపెట్టుకొని యున్నారు. కనుక వేఁటకుఁ బోయివచ్చెదను. అనుజ్ఞ యిమ్ము. తిరిగివచ్చిన కొలఁదికాలములోనే నిన్ను మన్నింపఁ గలవాఁడను.

భానుమతి :- (కన్నీరు నాపికొనుచు) అనుజ్ఞ యిచ్చుటకు నే నెంతవారము.

(రాజు నిష్క్రమించును.)

భానుమతి :- (కన్నీరు విడచుచు రాజును వెంబడించి) నేను ద్వారస్తంభమున కొఱఁగబడి యార్యపుత్రుని మార్గము గనుఁగొనియెదను.

(అని యందఱు నిష్క్రమింతురు.)

ఇది మొదటి యంకము.

......

(రెండవ యంకము)

(అంతట చేటి చిమ్ముకొనివచ్చి ప్రవేశించుచు.)

చేటి :- (రొమ్ము బాదుకొనుచు) హా! మందభాగ్యురాల

నటు నేను దైవముచే హింసింపఁబడితిని.

రెండవ చేటి :- (ప్రవేశించి) సఖీ! అంతఃపురమునందీ కలకల మేమి ?

మొదటి చేటి :- (ఏడ్చుచు) సఖీ! ఏది మనకు సకలాభీష్ట ప్రదాయినియో యేది నగరసీమంతమణియో యేది బంధుహృదయంబులకు మనఃప్రీతికల్పలతయో అది రాజునకు వ్యాఘ్రము వలని యసత్యమరణంబును విని దేహము చాలించినది.

రెండవ చేటి :- (గడగడ వడఁకుచుఁ గన్నీటితో) ఈ యనృతమును బయలుపఱచిన దురాత్మపాతకుండెవఁడు.

మొదటి చేటి :- దేవరసమీపమునందుండియే వచ్చిన దురాత్ముచేఁ నిమ్మాట ఇది నిజముగాదని శోధింపఁబడియు దేవి తెలిసికొనదయ్యె.

ఇద్దఱు :- (కరుణ బహుమానములతో)

కం. అనృతమగు భర్తృమరణము
వినినంతనె ప్రాణములను విడు నీ కీర్తిన్
ప్రణయంబు క్రియాపూర్వం
బనియెడి సూక్తమునేఁ దహస్తంబయ్యెన్.

(తెరలోపలఁ గలకలము.)

ఇద్దఱు :- అయ్యో! దేవి యిప్పుడు పట్టణము వెలుపలకుఁ దీసికొనిపోఁబడుచున్నది. ఈ దురాత్ముఁడును వేఁటనుండియే మరలిన రాజునొద్దకే పోవుచున్నాఁడు. కనుక మనముద్దఱమును వెనుకపడకుండ దేవి ననుసరించి యాత్మను నిరపాయముగఁ

చేసికొందము.

(అని యిరువురు నిష్క్రమించిరి.)

ప్రవేశకము

(పిదప మృగయనుండి మరలి రాజు పరివారసహితముగాఁ బ్రవేశించును)

రాజు :- (ఎడమకన్ను అదరినట్లు నటించి)

కం. అతికష్టమునఁ దను తమ
హితాహితముల నెరుఁగక, రిపువుని కడా
కృతులయ్యు నింగములో స్వం
ధితముల వ్రాయుచు నున్నా తెలిసికొనియెదో.

(చింతోద్వేగములతో) ఇది నిజముగా మన దుర్మంత్రంబునకు దుర్విపాకంబైన ఫలం బుద్భవించుటను సూచించుచున్నది. అది యుక్తము.

మ. అకటా! భర్తృవియోగఖేదమునఁ బ్రాణాపాయమందంగఁ బూ
నిక ప్రేమాకులమైన చిత్తమునఁ జెందెంకొమ్ము మృదంగి;
యూరక దోషంబు గుణాన్య మోహితిని మూర్ఖత్వంబు;దానఁ ద
ప్పక ప్రాప్తించి [illegible] పాతకమంబుగా.

(ప్రవేశించి గడగడలాడుచు.)

పురుషుఁడు :- దేవా! దేవికి (అని సగము చెప్పి నోటమాట రానియట్లు నటించుచున్నాఁడు.)

రాజు :- (వ్యాకులత వహించిన చిత్తముతో) దురాత్మురాలా! ఏమి, దేవికి [illegible]

శత్రుహారి నిర్వేదము

పురుషుండు :- నేను దేవరవారి యాజ్ఞానుసారము గా దేవరకు వ్యాఘ్రమువలని మరణంబును వెల్లడి చేయఁగా విన్న యామెకు.

రాజు:- (వగచుచు సంశయముతో)

శా. ఏమీ ! దేవికి సంభవించినద ? హా ! మూర్ఖ ! దండంబునన్.

పురుషుండు :- దేవుని మార్గముకు ఎదురుచూచ ద్వార స్తంభమును ఆనుకొనియున్న యామెకే

రాజు :- (కన్నీరు విడుచుచు గద్గదస్వరముతో) ఏమి పలుకఁ బూనితివి ?

శా. స్వామి ప్రాయితమయ్యెనే ! హాతుఁడనౌ
నా కిక్క లైర్లోకమున్.

పురుషుండు :- ప్రాణ నిశ్వాసంబులు తిరిగిరానట్లు పోయినవి.

రాజు :- (స్పృహతప్పి నేలమీఁదఁ బడుచున్నాఁడు.)

పురుషుండు :- (పట్టుకొని) దేవా ! [illegible].

రాజు :- (ఇంచుక తేఱి)

శా. హా మాతృకనువందు మాత్రమటు నిశ్వాసాలు పోలేదు, ఆ
భామే యోత్సవహారి శత్రుహారి గేహంబందుఁగూడన్ అనెన్.

(అని మరల సొమ్మసిలి పడుచున్నాఁడు )

(పరిజనులు పట్టుకొనుచున్నారు.)

రాజు :- (ఎట్టకేలకు మూర్ఛఁ దెలిసి) హా ! అయ్యో మనోజ్ఞములైన విలాసములు తాఱుమాఱైనవే. అక్కటా !

కం. అటువంటి రమ్యనేత్రము
నెటులెన్ విడనాడెనట్టి దృష్టులు, మఱి య
క్కట! స్మితమధురోక్తులు, హా
మెటుల విడువఁగలెఁ బంకజేక్షణ మొగమున్.

(తహతహపాటుతో) దేవి యిప్పుడెందున్నదో చెప్పుము.

పురుషుఁడు :- పట్టణమునుండి వైద్యుని దీసికొనిపోవుచుండఁగా నేను జూచితిని.

రాజు :- (దుఃఖముతో) అయ్యో! చితిమీఁద దేవిని దహింప వలయునని బంధువుల ప్రయత్నము కాఁబోలు.

(మతిభ్రమణముతోఁ దిరుగుచు, క్రోధముతో) కటకటా! ఇట్లు చేయరాదు.

చం. సుమశిరిసెంపుఁ బూవకరమున్నొనఁబోలిన యీమె మేనుఁ గై
కొనఁదగునే సెగల్వగలఁ గూరిన కాష్ఠచితాగ్ని; కయ్యో! నా
తనువున నిల్పు శాపాలఁ విరాళముఁ జెంది నరాంగిస్నేహము
జనిత మదీయకామశిఖ సత్వరమే మెయిఁ వేల్చుకోఁదగున్.

(నడచిచూచి) ఇదిగోఁ ప్రాణేశ్వరి యీ శ్మశానమందున్నది. హా! ఇసీ! ఎంతకష్టము.

ఉ॥ కాడిదిగోఁ జితిన్ నగముకాలిన పీన్గుల కాగు వెక్కసి
యారెడి నక్కలార్తి శయమంది ఘణంబు పరిభ్రమించి,
యల్లాడును ఇట్టు గృధ్రములహో! నయనాంధము,
పూతిగంధలం వేడకు ధూమ్యః బాధితరౌ,
రొండును మర్త్యజాతిచ్ఛ చేసిటన్.

(అని మూర్ఛిల్లి పడుచున్నాఁడు.)

తెరలో హాహా గోలలును.

(పరిజనులు రాజును బట్టుకొందురు. రెండువైపుల బంధువులు రాజు నవస్థాంతరమును జూచి శోకముచేఁగళవళపడి యేడ్చుచున్నారు.)

రాజు :- హా హా! ఇప్పుడును భర్తృహరి జీవించుచుననియే బంధువు లనుకొనుచున్నారు కాఁబోలును.

ఉ॥ బందుగు లాలకింపుఁడిది వట్టిదె చామరధారిణింగి యే
సుందరి గర్దిపోఁచవలె సూక్ష్మముగా విడనాడెఁ బ్రాణముల్ మా
సుందరి వార్తవింటఁ జనఁ జూచియుఁగూడ సహింపఁజేసె విర
క్తిం దెరుఁగాన భర్తృహరి తేఁకువఁ బ్రాణము నిల్పనేర్చునే

(సమీపించి తెరవంకఁ జూచి దైన్యముతో)

దేవీ! ఇదియేమి?

మ॥ క్షణమున్ రెండును కుంకుమంబువలనన్ గాంతుల్;
క్రమంబౌను మాల్యమునున్ దాల్చిన; శైశిరార్కురుచులున్,
మ్లానంబుగావించు దేహము; నా నీవును భస్మధూసరవై,
యత్యంత ధూర్తాయు వక్త్రపు చితాగ్నల
మధ్యభాగమున నెరికిన్ వసింతోగదే.

పరిజనులు :-(తెర తెరుదుగాఁ బరికించి) ఓహో! మహాత్తరుఁడైన దేవళికుఁ డిదిగో.

దేవళికుఁడు :-(ప్రవేశించి) దేవా! దండములు.

రాజు :- దండములిట్లు ఇట్లు!

చ॥ విధి నిహతుండనై న ననువీడి సుఖంబుగ నీమెతో వియ
త్పథమునకు జీవలోకలోకమును బాసి యిదే పయనించెనోయటన్
విధ మెదియుంక; నామె వెనువెంటను బ్రాణము లేగఁజూడ దు
ర్విధి పోకుండనీ! విడిచిపెట్టక లాగుచునుండె వెనకన్.

అదియునుంగాక నేను స్వయముగానే ప్రియురాలిని మోసపుచ్చి యీవిపత్తును మీఁదికిఁ దెచ్చుకొంటిని. అదియు క్తము.

చ॥ ఇదియొక నూయి ద్రవ్విక్కొనియుండకటా! హతబుద్ధిగాలు; టి
య్యది యురగేంద్రునాస్యము స్వయంబుగనే సడలించి,
ముద్దుగొం; టిది తన కత్తిచేతఁగృప యింతయు లేక,
వధించికొంట; యీ యది గృహమందుఁ బండు
కొనియామయిలు దారిని పట్టేఁ జెట్టులే.

దేవశిలకుఁడు :- రాజా! మిక్కిలి గొప్ప దుఃఖకారణము తటస్థించినప్పుడే మనస్సున విరక్తిఁ జేసికొని మహానీయులు ఊఱడిల్లుదురు.

రాజు :-

శా॥ వైగుణ్యంబు మహోత్పాతరోమ నల్పంబున్ గనంబడ్డనే
లాగీ మానస మీమెత్తియకట! బాలాయంబు ప్రాపించు న
ద్వేగం; బయ్యది కొన్నియట్ట కణమేన్ శిల్లే గుణంబేని వెం
దేఁ గాన్పించిన నూఱడిల్లకెటు వర్తింతున్ తనార్థంబునన్

దేవశిలకుఁడు :- రాజా! అయినను విపత్సమయంబున
ధైర్యంబే యవలంబనము.

రాజు:- ఈ విధమ్మునట్టి విదా
గా వేళముఁ బ్రతిఘటించు యుత్నాంచు ధ్యాస

గావించెడి దేమి యగున్
దైవ తిరస్కృతుఁడనైన వానికి తలఁపన్.

(శవశోభ విలోకము నటించి చిత్తభ్రమతో)

దేవి! దేవీ!

గీ. అస్మదుభయానురాగ మహాంబు రాశి
యిది యగాధము; ఇట్టి దాఁటి నీవు దీని
నాకు వినిపాతమయ్యెఁ దన్మధ్యమందు
మోహ మొక్కటి మాత్రము మునిఁగితేల్తు.

హా! దేవి!

మ. ఇపుడే నీవు మనోజమంగళ కళాబృందాధివాసంబవై;
యిపుడే నా హృదయంబు ఘోరమగు నీదృగ్దారుణ పీడ; నే
నిపుడే మిక్కిలి మత్తుఁడన్; మదగజాఖ్యైక్యాశ్రయంబైతి; నే
నిపుడే మర్త్యమునుండి బాహ్యుఁడను నిష్కృష్టా
హతశ్రీకుఁడన్.

(తెరలో)

దేవా! దేవికి దహన సంస్కారము చేయుటకై సెలవొసంగఁ బడుఁగాక.

రాజు:- (ఆలకించి) అయ్యో! ఇట్లు ప్రయత్నింపరాదు.

(కోపముతో) ఔరా! బంధువులు మేము వద్దనిన దానినే చేయుట కుద్యుక్తులగు చున్నారు.

దేవతిలకుఁడు:- రాజా! ఇటువంటి నిర్బంధముతో నేమి ప్రయోజనము.

రాజు :- ఇదిగో నిర్బంధమే.

గీ. ఇదిగో విధిహతుండ నన్ని సడించి
మీరు చితిలోనఁ ద్రియుర్తాలి మేని నుంపఁ
దలఁతురే నిదే హృదయంబు నిలుపలేమి
నిందుఁ బ్రొవ్విత సేవని తెలుపఁగవలయు.

(అనియున్మాదముతోఁ జితిదరుగాఁ బరుగెత్తుచున్నాఁడు.)

దేవతిలకుఁడు :- అకటా! మనము కూడఁబోయి రాజును పట్టుకొందము.

(అని యందఱు నిష్క్రమించిరి.)

ఇది రెండవ యంకము

(మూఁడవ యంకము)

కంచుకి :- (తొట్రుపాటు నభినయించి) అకటా! జరాలో కంబులచేఁ దిరస్కృతుఁడనైన నాకుఁ జేతికఱ్ఱకూడ ఆధారముగుట లేదే. ఏమనఁగా,

కం. సహజముగ జరాహాతమయి
మహిపతిశోకమున మరల మఱిఁగి పిదపఁ ద
ద్విహాళ వికృతి సంభ్రమమున
విహాస్తమగు తనువుదేన ప్రేరిలఁ బడయున్.

(అతికష్టమున లేచి) రాజుగారి దుఃఖమును పోఁగొట్టుటకు ఈ యోగి పట్టిన ప్రతిజ్ఞను మంత్రికి విన్నవింతును. (వరచి చూచి) అహో! ఇదిగో ప్రధానుఁడు.

(ప్రవేశించి)

దేవశీలకుఁడు :- (విచారముతో)

గీ. ఒకరొరులయందు నెలకొని యున్న ప్రేమ
మనెడు దారమ్ము గ్రుచ్చఁగా నతివ్యథమగు
మరణ శోకాగ్ని కతుఁడైన ధరణినాథు
శోక మిపుడెట్లు మాన్పుదునో కదమ్మ.

కంచుకి :- (చేరువకు వచ్చి) అమాత్యా! ఈ యోగీశ్వరుఁడు "రాజుగారి దుఃఖమును దాను పోఁగొట్టుదు" నని ప్రతిజ్ఞ చేయుచున్నాఁడు.

దేవశీలకుఁడు :- (సంతోషముతో) సరేయట్లైన రాజొక్కఁడ నుండుఁగాక. నేను వెళ్లి యోగిని గనుగొందును

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

విష్కంభకము

(పిమ్మట ఉన్మత్తుఁడైన రాజు ప్రవేశించుచున్నాఁడు.)

రాజు :- ఓసీ! కాంతా! కాశీరాజ నందినీ!

ఉ. కాలమువొందె నాధుఁడనఁగా వినినంతటఁ బాసి ప్రాణమున్
స్త్రీల యశంబు ముజ్జగముఁ జేరఁగఁ జేసిన దానవీవహో!
అలి నేను శోచ్యముగునట్టి శరీరముఁ బాయనైతి హో!
రేల యువ ప్రకాండములకుఁగుడు నీయవకీర్తిఁ యుండుతిన్.

ఈమెను తొడమీఁద నుంచుకొని మృతుండనై నిలిచిన ఈమె ధ్యాన వశముచే జన్మాంతర మందైనను తోతెమో దిక్కు కాఁగలదని యాశయొ మిక్కిలి యుక్తమైనది.

(తెర లోపల)

హా! దివ్యకా! ఎక్కడఁబోయితే. హా! దైవమా! నాకు మిక్కిలి ప్రతికూలమవై నన్నుఁ బరిహరించి నా దివ్యకను నశింపఁ జేసితివా? (అని వికలముగా నేడ్చును.)

రాజు :- (ఆకర్ణించి) ఈ రోదనధ్వని ప్రాయికముగా దుఃఖోపహతుఁడైన నా వంటి వానిదియై యుండవచ్చును. కానిమ్ము, వెళ్లి చూచెదఁగాక. (అని నడచును.)

(పరిజనులు వెంబడింతురు.)

రాజు :- (తేఱి చూచి) ఔరా! ఈ యోగి బద్దలైన వంట కుండ కొఱకు వగచుచుఁ బడుచున్నాఁడు, కావున ఇతని నోదార్చెదను.

(పైని చెప్పినట్లు యోగి ప్రవేశించుచున్నాఁడు.)

యోగి :- హా! దివ్యకా! ఎక్కడఁబోయితే. హా దైవమా! నాకు మిక్కిలి ప్రతికూలమవై నన్నుఁ బరిహరించి నా దివ్యకను నశింపఁ జేసితివా? (అని వికలముగా ఏడ్చుచున్నాఁడు.)

రాజు :- యోగీ! ఊఱడిల్లుము,

యోగి :- (నిట్టూర్చి) కట్టా! దూరదేశ సంచారమున సహచారిణియై సమస్త గుణప్రణయినియైన నా దివ్యక భగ్నమయ్యెనిఁక నాకెక్కడి దుఃఖోపశమనము;

రాజు :- (దైన్యముతో)

ఆ. వె. ఎవ్వఁడైనఁ దనకు నెక్కువ ప్రియమగు
స్వల్ప విషయమేని క్షయము నొంద

నవటఁ జెందుచుండు ననుబోఁటి వానికిఁ
జెప్పనేల యిట్టి చెడుగునందు.

అయినను యోగికిఁ దెలియఁ జెప్పుదును. యోగీ! ఇది పోయి నందుల కింత పరితపింపవలయునా?

యోగి :- (కన్నీటితో) మీరెవరు? ఇంత నిష్ఠురముగా మాటాడుచుంటిరి. పోనిండు, దీని గుణములు మీకుఁ దెలియవు.

రాజు :- దీని గుణము లెట్టివి?

యోగి :- వాని నెన్నియని లెక్కింతును. అయినను గొన్ని లెక్క బెట్టుదును.

ఉ. పైకొన నేల నేలపిడకల్, ఉడిపైకొన, నీరు తేవఁగన్
పైకొనిపోవ ఖిడకయు, కావఁగ దానిని, మూఁత వేయఁగన్
వాక మొనర్పఁగా; దినఁగ; పానము సేయఁ దలాడఁ బూనఁగా
మాకు నతంబు వేలుపుల మానికమయ్యెను పాత్ర మయ్యరే.

రాజు :- అవును ఇది యిట్లాగే.

గీ. ఇష్ట వస్తువు గుణముల నెల్ల నిన్ని
యనుచు చెప్పఁడు లెక్క సేయంగఁ జాలు
స్నేహపాశమును బట్టి యానీతములయి
యన్ని సుఖహేతువులు గూడ నందయుండు.

అయినను ప్రతిక్రియాశూన్యమై వినష్టమగు వస్తువునై వగచి యేమి ప్రయోజనము.

యోగి :- దీని గట్టితనంబునను బరీక్షింపఁ బ్రయత్నించిన వాఁడనై

స్వయముగా నేలఁబడవైచి పగులఁగొట్టు కొంటినని యింతగా బరిత
పించవలెనె.

రాజు :- (ఖేదముతో) తనకుఁదాను సహింపఁజేసికొన్న ప్రియ
వస్తువు నెడల సంతాపమునకు విరామముండుటలేదు. ఎందుచేత ననిన,

గీ. కష్టపడు వస్తువెట్టిదైనఁ గంటఁబడిన
జనుని హృదయంబు మోహావశ బుగాఁగఁ
దానుగ సహింపఁజేసియు దీని నింక
నే హతాశుఁడు ఁగాలమెని బ్రతుకు,

(అని కన్నీరు విడిచి ధైర్యముతో) అయినను యోగీ !

గీ. అప్రియం బేని ప్రియమేని నవ్వి రెండు
వస్తువులను దానె విఘటింపను ఘటింప
పూజ్యయగు భవితవ్యతయె పూనుకరము
మానవుని దోషమున్నదే దానిలోన.

(యోగి రాజు మాటలను చెవులఁ బెట్టకుండ బ్రద్దలైన పెంకు
లన్నియు రొమ్ము పైనుంచికొని యేడ్చును.)

రాజు :- యోగీ ! ఏడ్పు యేమి ప్రయోజనము, నేను నీకింత
కంటె మిక్కిలి మట్టిపాత్రముగాని కావలసినచో వెండిబంగారు పాత్ర
ములైన నకే యిచ్చెదను.

యోగి :- (చెవులు మూసికొని) పాపము శాంతించుఁగాక.
వెండిబంగారములచే చేసిన దిబ్బెక వలన లాభమేమి ? మట్టి దిబ్బెకయే యిం
తటి యనర్థమును పుట్టించుచున్నదే. ఇంక వెండిబంగారము
మొదలగు వానిచేఁ జేసిన దిబ్బెలతోట తిప్పలేల మఱియేమో?

చ. మదములు గ్రాహముల్, భయము మత్స్యచయంబు,
విరోధముల్ సుడుల్ హృదయచలనంబు లూర్ములయి యే
దోషదూషిత దురర్థయుక్తమే సుదధిగ నిట్టి దయావదను
నొంది తరింపఁగలేక మున్గితిన్.

అదిగాక "నీకింత కంటె మిక్కిలి" అను మాటయు నట్టి యాటకము. ఇది యెట్టులనఁగా నిటువంటిది మఱొక్కటిది దొరకునా? అటువంటి మృదుస్పర్శ గలిగి, మనోహరాకారము గలిగి, సుగంభీరమై విస్తారమై దృఢప్రకృతి గలిగినది యింకొకటి యుండునా?

రాజు :- (నిష్ఫలత్వ బుద్ధితో)

సీ. గుణములనుబట్టి మిక్కిలి గొప్పవియగు
వస్తువులు శతంబు సులభ మైనఁగాని
ప్రణయమునఁ జేసి వస్తు వసారమైన
దాని మొనరించి తీయఁ జిత్తమున కెదియొ.

యోగి!

సీ. అధికముగ నాకుఁ బ్రియమిది యనెడు బుద్ధి
వస్తువునఁ గల్గు సుందరత్వమునఁ గాదు
నిక్కువంబుగ గుణముల లెక్కఁగొనని
మోహ ధనముగు స్నేహంబు మూలమిచట.

యోగి :- ఓరి! మూర్ఖుఁడా! స్నేహ మొక్కటియెగాదు సుమీ, ఇది యుండినచో శరీర పోషణము నైతము సమకూలును.

రాజు :- ఈ పాత్ర ఒకవేళ నష్టము గాఁబోయినను ఎంత కాలమని మన్నఁ గలుగును.

గీ. కల్పకోటులైనఁ గల్పశతంబైనఁ
గల్పమైన నర్ధకల్పమైన
స్థిరమిదైనఁ గొంత చెల్లునీ దేహంబు
ద్విత్రి దినములందు దీనికేల.

శరీర పోషణము సేయునది నష్టమయ్యె నని వగవఁబనిలేదు. ఏమంటి వేని.

ఉ. ఈ మెయికిన్ హితంబులగు నీ నరకుల్ తమ లేమిచేత నెం
తే మఱఁగించు చిమ్ము వెడలించు మహాశ్రమ మక్కటా! విప
త్స్వేమమె కాదె యీతనువు చొప్పుఁ దలంపఁగ; రెండు,
మూఁడె యుండామలిలన్ ఫలంబు; లవియైనఁ,
గరోదక యోగతుల్యముల్.

యోగి :- అటులయ్యును లోకము అప్రియంబును మాని ప్రియంబునే వేల యనుసరించుచున్నది,

రాజు :- భ్రాంతి వలననే, చూడుము.

మ. ప్రియమై కన్పడు దాని కల్మి మెయి వేరితిన్ ముదంబానాయా
ప్రియ నందందు విపత్తు చేతనిదయే తీక్షంబనాఁ తీవ; వ్య
త్యయమై వీనిని యప్రియంబును నిజంబౌ సంపదాపత్తులన్
గయికోఁ జేయుఁ, బ్రియాప్రియత్వముల కజ్ఞానంబె,
మూలంబగున్.

యోగి :- ఇది నాకుఁ గూడఁ జక్కఁగాఁ దెలియును, కాని మనంబు ప్రతిక్రియా రహితంబై పరితపించుచున్నది.

రాజు :- యోగ్యమైన వస్తు విమర్శనము సైతము ప్రతికారము సేయఁజాలకున్న నింకఁ బ్రతిక్రియ యెట్లు ?

యోగి :- దీనికి మరణమే ప్రతీకారము. దీనిని నా ఱొమ్ముపై నుంచుకొని మృతినొంది మఱియొక జన్మమందునైన దీనితోఁ గలిసికొనుటకు ప్రయత్నింతును.

రాజు :- (చిఱు నవ్వుతో) సంసారమునకు మూలమైన మహామోహ మనఁగా నిదియే. ఇటువంటి దుఃఖమయంబులైన దుర్విలాసంబులన్నియు దీనివే.

యోగి :- (పకపక నవ్వి)

గీ. పరుల కుపదేశమును జేయునట్లు స్వార్థ-
మూఢునకె యిట్టి పాండిత్య మొప్పుఁజిమ్ము
కూడుకొనిపోవు దీపంబు వేఱొకటగు
దీపమును వెలిఁగింప యత్నించు విధము.

(రాజు సిగ్గుచేతఁ దలవంచుకొని చింతిల్లు చుండును.)

యోగి :- రాజా! ఏమి చింతిల్లుచున్నాఁడవు?

రాజు :- మహాత్మా! మఱి యింకేమున్నది? తమరు నా మాటలచేతనే నాకుపదేశించి నా యీ దుఃఖమును బోఁగొట్టితిరి.

యోగి :- అవును. ఇదియుఁగాక, నేను భగవతి యగు వింధ్యవాసిని నవలోకించి రాఁగా నీ యీ వృత్తాంతము దెలిసి సత్త్వగుణంబయిన కరుణ రసముచేత నిన్నుఁ బ్రబోధించితిని.

రాజు :- అటులయిన మీరు గోరక్షనాథులు గావచ్చునని నా నిశ్చయము.

యోగి :- ఇదియు నిజమే.

రాజు :- భగవానుఁడా! నేను దయచేత నీ యంధకూపంబు

నుండి చక్కఁగా లేవనెత్తఁబడితిని. (అని పాదములపైఁ బడు
చున్నాఁడు.)

(గోరక్షనాథుఁడు లేవఁదీయుచున్నాఁడు.)

రాజు :- ( చేతులు జోడించి ) నేను మరల నిట్టివంటి యనర్థంబునకుఁ బాల్పడకుండునట్లు ఇటుమీఁద నేది యోగ్యమో దానిని ఆచార్యుఁ డుపదేశించునుగాక.

గోరక్షనాథుఁడు :- బాగు! సహింపరాని దుఃఖము వలన అవమానంబను నాఁగటిచే దున్నఁబడి, వివేకమనెడి జలముచేఁ దడుపఁబడిన నీ హృదయమనెడి సుక్షేత్రము విజ్ఞానమనెడి విత్తనంబును నాటుటకుఁ దగియున్నది. వినుము.

శా. సంకల్పంబున నీ సమస్తమగు సంసారంబు పుట్టెన్, నిరా
తంకాంధ్యాస్పదమిద్ది మాన్పఁదలఁతేని దన్మూలమున్ ద్రెంపు
నిశ్శంకన్; బ్రహ్మము నెందునైక విధమున్
సచ్చిత్స్వ రూపంబు నిష్పంక స్వాంతతఁజూడు;
చూచితివయేన్ బ్రాపింతు నిర్వాణమున్.

రాజు :- మహాత్మా! అకటకు మూరుఁ బేరులైన సంకల్పములు నాచే విడువఁబడినవి. బాగు! బాగు!

కం. ముకురనమున్నై దేనివలపుల్ ప్రతిదిక్కున యందు
మోహాప్రాకరములగున్; యదీయ ఫలరాశి రసాను
భవంబుచేతఁ బాటు కలుగు; నీ పని విడకటు
ప్రతిభటించి నట్లుపోలె సేఁతి నిరసించి యోగుల,
గడించితిగ ల్పారి! మీఁద మోక్షమే.

ఈ తత్త్వచింతన మెట్లు లభించును?

గోరక్షనాథుఁడు :-

సీ. విషయములనుండి మనసును వెలువరించి
వేఱొక స్థానమందుఁ బ్రవేశపెట్టు;
స్వప్రకాశ మానందరూపంబునైన
యాత్మమును బొందఁగలవు స్వయంబుగాను.

రాజు :- అట్లే యగుఁగాక. దగ్గఱనేయున్న విజనంబగు నుద్యానవనంబునకుఁబోయి దీనిని జింతింతును.

(అని అందఱు నిష్క్రమింతురు.)

ఇది మూఁడవయంకము.

—: o :—

(నాల్గవ యంకము)

(ప్రవేశించి)

దేవశీలకుఁడు :- (ఆనందముతో) ఈ యోగిరాజును శ్మశానమునందుండి యుద్యానవనంబునకుఁ దీసికొనివచ్చి మహోపకారము గావించెను. కనుక నేనుగూడ నచ్చటికే యేగెదను. (అని నడచి చూచియు) ఔరా! ఇదిగో రాజు యోగితోఁ గూర్చుండి ధ్యానించుచున్నాఁడు. కావున నిశ్చయముగా విగ్రహింపఁబడిన శోకసాగరము వలని తరంగంబులు ప్రవృత్తి బహిరింద్రియములను మూసివేసినవి. అది యుక్తము.

సీ. దుఃఖదావానలాది సంతప్తమతుల
దివ్యాలంబనములఁ జేరిరెదు

నింద్రియమ్ములఁగడు నిగ్రహింపకకట!
యెవ్వఁడానందమును ముఖయింపఁగలుగు.

(పిమ్మట రాజును యోగియుఁ బూర్వోక్తవిధముగాఁ బ్రవేశించుచున్నాడు.)

రాజు :- (ధ్యానము ముగించినరీతి నటించి సాత్త్వికవికార మభినయించి సంతోషముతో) మహాత్మా! విజ్ఞానసుఖంబుమీఁదఁ గొండొకరుచి నాకుదయించుచున్నది.

గోరక్షనాథుఁడు :- అభ్యాసమైన కొలఁది, పూర్ణానందము సైతము పడయఁగలవు. అష్టాంగసహితమైన హఠయోగంబుకూడ యుక్తసమయమున నీకు ఉపదేశింపఁబడఁగలదు.

రాజు :- భగవానుఁడా! ఈ వరంబును గైకొంటిని. (అని పాదములమీఁదఁ బడుచున్నాఁడు.)

దేవతిలకుఁడు :- (పార్శ్వముతో) ఈ ఋషిచేత నివారిత దుఃఖుండైన రాజు ప్రముదితుండునుంబోలె నగపడుచున్నాఁడు, కనుక ఇదేసమయము (అని సమీపమునకు వచ్చి) దేవరవారు దేవి దహనసంస్కారము చేయుటకై సెలవు దయచేయుఁడు.

రాజు :- (ఊరకొనుచున్నాఁడు.)

దేవతిలకుఁడు :- దేవా! ప్రత్యుత్తరమొసంగుఁడు.

రాజు :- (నవ్వి) ఆ సమయము గడచినది.

గీ. నీవు మంత్రివి నాకు, నే నీకు రాజ
నను మమత్వము దేనిచేతను జనించె

894.8132
NAR
Bh



నట్టి వ్యామోహమున మూలమంతరించి
గురుకృపాసిద్ధ సర్వార్థకుడవు గాకు.

కావున నిప్పటినుండి యాజ్ఞాపనభారము నీకే యగుంగాక. లేదేని నీ రాజపుత్త్రునికైనను గానిమ్ము.

దేవతిలకుఁడు :- (యోగినుద్దేశించి) యోగీ! పామువేతఁ గఱపించి తేలుకాటువలని దోషంబు మాన్పుట యుక్తంబుగాదు.

గోరక్షనాథుఁడు :- మంత్రిపుంగవా! నన్ను నిందించి యేమి లాభము? శోకమువలనఁ గలిగిన వైరాగ్యమునుండి రాజును మఱలింపుము. నేనుగూడ నిన్ననుసరించెదను.

దేవతిలకుఁడు :- రాజా! ఇది యేమి?

చ. కనకనలాడు నిప్పులను గాచి సహోద్ధృతమున్ సమంబుగా
జనితము సూపసంపలన సాధువుకైన ఘృతంబుపోలికన్
ఘనమగునట్టి విక్రమమునన్ బరిపక్వముఁజేసి జ్ఞానమున్
జనితము సూపసంపలన సాధుపురాజ్య మహోజ్జ్వలమెంగున్.

రాజు :- ఆ సమయము గడచిపోదని చెప్పితిని. ఇప్పుడైనచో.

శా. సాకల్యాంతరదాహ సర్పగరళస్ఫూర్తిప్రదోషజ్వ రో
ద్రేకప్రాప్త వికారజాంతిజనితాతిగ్లాని మూర్ఛుండ, స
న్తోషా తీక్ష్ణరసాపరక్షుఁడ ననద్యుల్గాని యున్మాత్తుఁడన్
నాకున్ మద్యనిషూరి రాజ్యమునలెన్ రాజ్యంబుత్యాజ్యంబగున్.

దేవతిలకుఁడు :- రాజా! ఏమిది? ఇంతగా సాధింపఁబడిన ధనంబైనను నీ హృదయంబు నాకర్షింపకున్నది.

రాజు :-

సీ. పరులప్రాణంబులను బొంచి పడఁగుపలయుఁ
దనదు ప్రాణముల్ పీడించి మనుపవలయు
స్వల్పపు వ్యయంబుఁ బ్రాణకష్టంబు, ప్రాణ
హానిదము దన; మీవిప త్తదఁగె నాకు.

దేవతిలకుఁడు :- హా! ఇసీ! ఇతరులెవ్వరును గోరనియట్టి యభాగ్యం బైన చేదతిరస్కారంబునుం గూడ నీవు మన్నించుచున్నాఁడవు.

రాజు :-

ఉ. చోరులచేత భీతిఁబొడసూపదు; గల్గదు సాధ్వసంబు భూ
దారకులంబునుండి; పగఁదాల్పరు దుష్టు; లతృప్తి కృత్యము లె
వ్వారును జెంద; రయ్యెడు మహాగ్యదరిద్రత నాకుఁ; జంచలా
కార సుదై కరస్థులకుఁ గల్గుత మీ కలభాగ్యసంపదల్.

దేవతిలకుఁడు :- సుఖోపపత్తమై యనేకవిధంబుల హృదయానందకరముగు పుడమి యేల యవమానింపఁబడుచున్నది.

రాజు :- నేనుగూడ దీనికి బహుమాన పాత్రంబ నగుదు నేని యిది యెట్లవమానింపఁబడును. చూడుము.

ఉ. చక్కఁదన బున్నారతము శౌర్యము నార్జవమున్ బ్రభుత్వమున్
జిక్కఁబయున్న ప్రాయముగల విస్త్రులఁ గొంతవఁబాగులన్ వలెన్
వశ్యకృత్తులఁ గొల్చుతుం బ్రజల కంకగతం బగు కర్షైని పేఁ
-దెక్కడ కర్పనంతు మహా యెప్పటి కర్తలఁ గోరు వేశ్యలై

మఱియును.

ఉ. ధనిన దానికిం బ్రమద మింతయు లేమి యటుండ నల్గద
గ్వాళి ఖురప్రహారములతై పశ్చఁబట్టును పీరులంచు దీ.

మాలి ధరిత్రి; గాసెదుకు మూర్ఖుని దీనికిఁ గాఁ బ్రియాసువుల్
గోలుపడంగఁ దద్రుధిరలోల వ్యాళాంతర యాట కేలొకో.

దేవతిలకుఁడు :- రాజా! బహు జన్మార్జితంబయిన పుణ్యంబులచేత లభించిన రాజపదం బెవ్వఁడు విడువ నిచ్ఛగించును ?

రాజు :- (నవ్వి)

ఉ. రాజితఁ దంచు రోగములు రావొకొ యంక; మహోష్మ సంజ్వరో
ద్వేజితమౌచు దుఃఖములు ద్రెళ్లనొ; పోవునొ క్షితినావదల్
రాజముఁ డీశ్వరుండని తలంకి యసువుల్ గ్రహింపకుండునో
భీతి మదేమి ? యీ ధరణిభృత్పద మంతఁగ దుర్మదంబిడన్.

దేవతిలకుఁడు :- అయ్యో! పాపము ఈ యేడ్చుచున్న బంధువుల విడనాడుటకు నీ కెట్లు మనసొప్పెను.

రాజు :- యోగ్యులైన బంధువులు పరలోక పరాయణుని యొడలఁ బరిణామమునఁ దప్పక సంతోష పడెదరు. ఇతరులైనచో

ఉ. నాశమునొందు మాటికి మనంబున నుబ్బుచుఁ గైకొనేద్దు! రెం
తేసి మతుల్ పొనర్చెదరు వృద్ధి ఘటింపఁగ లోనఁగుందుచున్
దోసములెన్నుచున్, ధనముతోడి సుఖంబున సంచరింత్రు; వీ
రే సరియైన బాంధవుల యేని మహేశకు లింక శత్రువుల్.

దేవతిలకుఁడు :- ఇటులైనచో బంధువులను వేరు పెట్టుకొన్న విరోధుల చేత నీ భూమి యాక్రమింపఁ బడుచుండఁగా నెట్లు సహింపఁ దగును.

రాజు:- తనకిది తాను వీనికని తల్చెడు మూఢజనంబు పుత్త్రుఁడం
చును హితుఁ డంచు జ్ఞాతియనుచుం బరుఁడంచు మతిన్ భ్రమిం

చుచుం, డును విడి నిట్ట మోహము ననున్, మఱొక్కఁడె
వంటి పొందఁగా ననుచితమైన యా
పుడమినందిన మాకిది యైనఁ బోవునే.

దేవతిలకుఁడు :- (ఖేదముతో) హా! రాజలక్ష్మి! యెంత నిర్భాగ్యురాలవై పోతివి?

రాజు :- దుష్టానువర్తిని యగు నియ్యది నిర్భాగ్యురాలే చూడు.

చం. కదలి, విషంబువాఁడి, సురకంబుల జాలుపు, బాడబాగ్ని చె
ల్లెలుకు మహోర్మ్మలాటఁ, గాని యుద్భవమయ్యెనో
పాపలక్ష్మి యప్పుడు స్పృశింపదేమొ సుధఁ తోబ్బుట్టువు
నీతిని గల్పవృక్షము, బుడుకఁ దనంబుఁ జందురుని బోందు
పరాకు యుగ ప్రియత్వమున్,

మఱియును

మ. పతె స్వారాజ్యమునుండి యానహుష భూపాలుండు,
గామించెఁ జంద్రుఁడు గుర్వంగన, గౌతమర్షి సతి
నింద్రుండొందెఁ, బాతాళమున్ బడ సెంగా బలి; మగ్నులైరి
చిరమిళ్ళంగిన్ నవాంబోధిలోఁ గదకుం జేరిన వారలేరి
తను యంకం బిసిరిన్ జేర్చియున్.

దేవతిలకుఁడు :- అట్లైనఁ బరలోక హితులైన దేవతల యారాధన వశంబున రాజ్యలక్ష్మికి సత్కార్యానుసరణంబు సిద్ధించుఁగాక.

రాజు :- భగవానుఁడగు నారాయణుఁడు సత్త్వ చిత్తుల నెఱిఁగినంత మాత్రమునఁ బ్రీతుండగు చుండఁ దక్కిన వేల్పుల నారాధింపఁ బనేమి? వేయి మాటలేల?

చ. ఇతరు లధీన వల్లభకు నేల ? స్ఫులింగములేల కల్గఁ జేన్
పాతకపావకుండిడిన జాల మిణుంగురుఁబుర్వులవేల; ధారుణీ
పతికిఁ గడాంబులేల ? తిఁ: స్వర్ధునిగల్గ నూతులేల; దే
వతలకు మందులేల ? తలఁపన్ హరి, నేల ? తదన్య దేవతల్.

దేవతిలకుఁడు :- రాజా ! ఇట్లగుఁగాక, అయినను యౌవనంబున విషయంబు లనుభవించి వృద్ధత్వంబున నిస్పృహాంతమైన నీ విజ్ఞానంబు కించిత్కరంబయగును

రాజు :- (చిఱునవ్వు నవ్వి) విషయానుభవ మున్న వానికి వ్యతిరేకముగాఁ జెప్పుట యుక్తము, చూడుము.

చ. విషయములన్ నరుం డనుభవించెదు నన్నది వట్టి భ్రాంతి;యా
విషయమె నిశ్చయంబయిన వీడఁడ జావిషయెచ్చుఁ; దిమ్మటన్
విషయములే భుజించు నరునిన్ జెలుకట్టు మదూహఁ; గావునన్
రసమిది పిల్చి తృప్తములనన్ విడు నీ రసులైన వృద్ధులన్

అదియునుగాక,

సీ. విషయమునకు విషమునకు వెలయు భేద
మస్మృత మొనరించెమనుజుఁ; డయ్యది కళము గ
నబడని యటాయని పదద్వయమును వేఱు
సేయఁగా నిట్టి యాకారమాయె నిజము.

మఱియును.

సీ. యౌవనము వందెయుట్టి హాకారమైన
నిఖలతృష్ణను ద్రోలఁగింప నేర్చియున్నఁ
గాక పఖ్యమైన జరచేతఁ గాఁగిలింపఁ
బడినదే నెఱ లాగిన బెడలఁబడదు

చూడుము.

చ. ముసలితనంబ యన్ జ్వరము ముంగొనినైం గొనజీవమున్న యీ
పసువుల తృష్ణ దీర్చఁ జీయు,పండ్ల దృఢత్వము బట్టువల్వనున్
దెసలఁగనుల్ గనుంగొనుట, తిన్న నియాయువు దీర్ఘ భావమున్.
పస నిడదిన్ తదన్య విభవంబుల లాగియు మత్తిలున్ గడున్

దేవతిలకుఁడు :- అహో! కష్టము మహాయోగీ! ఏది ప్రకారము.

గోరక్షనాథుఁడు :- రాజా! వైరాగ్యము గలుగుటలో కారణమైన నీ ప్రేయసిని యోగబలముచే జీవింపఁజేసి రహస్యముగా నిన్ను ఆమెతోఁ గలిపి నీ నిర్వేదమును పోఁగొట్టెదను.

(అని రాజు చేయి పట్టుకొని నడచును.)

దేవతిలకుఁడు :- (ఆనందముతో) నేను ఇక్కడనే రహస్యస్థానమును సంపాదింతును.

(అని అందరు నిష్క్రమింతురు)

ఇది నాలుగవ యంకము

— ✿ —

(అయిదవ యంకము)

(అంతటస్మృతినొంది బ్రతికిన భానుమతియు రాజును ఏకాంతమునఁ బ్రవేశించుచున్నారు.)

భానుమతి :- ఆర్యపుత్రా! నా యంగంబులు లోత్తిగాఁ ద్రాణదప్పియున్నవి. కనుక నన్నుఁ బట్టుకొనుము. (అని కౌఁగిలింపఁ బోవుచున్నది.)

రాజు :- (నివారించుచున్నాఁడు.)

భానుమతి :- (ఆశ్చర్యముతో) ఆర్యపుత్రా! పెడమొగము పెట్టుచున్నావేమి?

రాజు :- నేను పెడమొగమైతినా? లేదు.

భానుమతి :- నా దేహమును స్పృశించుటకు సైతమిచ్చగింపని నీవు పరాఙ్ముఖుండ వెట్లుగావు?

రాజు :- కం. నేనీలిఁగితి ననంగను
ప్రాణములిఁక విడిచితి యథార్థముగా నే;
దీని ప్రయోగంబున
నే నజరామరణభావ మిచ్చింతుఁ దగన్.

భానుమతి :- (భయపడి తనలో) నిజముగా నితఁడు నన్నుఁ బరిత్యజించి యిట్లనుచున్నాఁడు. అకటా! యితనిని వారించుట యెట్లు? కానీ యీలాగు చేయుదును. (కోపమువలనఁ జంచలంబులును నతిక్రంబులునైన చూపులతో రాజును జూచుచున్నది.)

రాజు :- (తనలో)

సీ. తరళ జలజాక్షి! నీకు నేత్రములకొనలఁ
గాలకూట కటుత్వంబు కలుగఁబోలుఁ
గాక యివి యెట్లు మోహాంధకార గుహను
మానసము ముంచు క్షణపాతమాత్రమునను

అంతేగాక.

సీ. తరళము మనోవికార భంగురము నైన
తరుణుల దృగంత పతనంబు దారుణంబు

కొండమందియ్యది విపాకమొందెనేని
నామనోన్యమైన వివేకమేమిచేయు.

భానుమతి :- (సంతోషముతోఁ దనలో) ఆర్యపుత్రుఁ డను కూలుఁడై నట్లగపడుచున్నాఁడు. (అని చిఱునగవుతో ముఖము వంకరగాఁ గనుంగొనుచున్నది.)

రాజు :- (కంటి నడ్డగించుచు) అంతతో దృగ్భంగిఁజాలింపుము;

గీ. కామసంతైన యా మసీధారవృష్టి
కొందనుక వారించెను హృదయసీమ,
అందనుక హారిణాక్షి రమ్యంపు దృష్టి
యంగతోద్దీపకంబయి యలరె నౌర!

భానుమతి :- (కన్నీటితో) హా! దైవమా! నీ చింతలో నిట్లు పరిణమించితివి.

రాజు :-

స్మరచిత్రంబులఁ జేసెదే కనుల; చీడించెదు క్రూరంబుగన్
చిత్రప్రేమ వచస్సు లేమనెదు; గావించెదు యాలాపముల్
మఱి,నాకంబునకున్ భయంపడుచు భామా! చిడియాయాలుచుల్
గరకామేచ్చుఁ దనై వనా యొడల నిష్కార్యంబులీయత్నముల్.

అదియునుంగాక,

శా. కామపి నాత్మనిగ్రహముఁ జెందిన, కంఠయుగవ్యాయామా; మదిన్
గానుఁడు కుంతదాపుఁడయినన్ మఱి మేనక యెంత; మేనఁ దో
రామియదంగినన్ వ్యాధిఁ దిరస్కృత యూర్వశిగాక యుత్నముఁ గా
రామెటుకల్గునూయనె కరల్చిన భావముగల్గిలోటకై.

భానుమతి :- ఆర్యపుత్రా! ఇటులైన జనకమహారాజువలె నీవును గృహమందుండియె జ్ఞానంబు సాధింపవచ్చునుగదా.

రాజు :- జీవన్ముక్తులైన జనకాదులు. అనేక జన్మ సంసిద్ధులు. అపక్వమతులమైన మమ్ముఁబోఁట్లకిది యనుకూలింపదు. కావున.

గీ. అంధకూపముఁబోలు గృహంబునుండి
స్వాంతమిపుడెత్తితిని గురూపాసనమున
మాటిమాటికి సంసారమార్గమోట
దానఁ బడనీయకుండు నీ మానసంబు.

నే నింటనున్నప్పుడు దీని నెఱింగియుఁ జక్కఁగా నాచరింపలేనైతి. అది యుక్తము.

గీ. కనుఁగొనుచునుండఁ బ్రియములెల్లను నశించె
స్వాంతమూరించు మిగిలినవానికింక
జయముల నొంచినొంచి యెయ్యవి విశేష
చింతఁ గలిగించునో యనె చేసినాఁడ.

హా! ఇసీ! అయ్యో!

చ. తపముఁ దపింపనైతిని, బ్రతప్తులఁ జేసితి నన్యులన్, ధనం
బపరిమితంబుఁ గూర్చితి గృహంబులఁ; బర్వత కందరంబులన్
తపములొనర్చనైతి వ్యథలందితి; శాంతి సుఖంబునైతి మో
హపదవిన్ చ్యుతుండయితి; నమ్మ్యతఁ జేర్చకనైతి మూర్ఖతన్

(అని పరాఙ్ముఖుఁడై వడిగాఁ బోవుచున్నాఁడు.)

భానుమతి :- ధూర్తా! నన్ను విడిచి యెక్కడకుఁ బోయెదవు
(అని పైబట్ట కొంగుఁ బట్టుకొనుచున్నది.)

(రాజు ఉత్తరీయమును విడిచిపెట్టి పోవుచున్నాఁడు. భానుమతి దగ
గత్తి చేతులు పట్టుకొనుచున్నది.)

రాజు :- (నిలువఁబడి కోపముతో) ఛీ! భవాళదుష్పాత్రాను
బంధినీ!

మ. మలమూత్రంబుల మాంసశోణితములన్ మజ్జాస్థులన్ మించి తో
లు, నన్నంపునరంబులన్ బిగువుగా బంధించి, యూర్ధ్వంబుగా
బలు వాలంబు భయంకరంబుగఁ దగుల్పన్ బొల్చుతో బ్రాంతిని
వలనంగల్గు దురంతకోట్లు గణియింపన్ నేర్తు వే నెన్నిటన్.

మఱియును.

ఉ. ఘోరమ్ముల వేవగింపఁజేయు ముట్టునై; మాంసపుముద్ద చన్గవన్
ద్వక్కుక్కుకఫంబు నెమ్ములగు కళ్ళను రోయ మొగంబు నాను నై;
జెక్కుడి దేహసంగము సహింప గళాగత వాయు భస్త్రికన్;
కొక్కెటికేల స్త్రీకి మలమూత్ర మహానరకంబు రోయఁగనే,

(అని చేయి లాగుకొనుచున్నాఁడు.)

(భానుమతి యేడ్చుచు రాజుకాళ్లమీఁదఁ బడుచున్నది.)

రాజు :- (ఖేదముతోఁ దనలో) ఔరా! విషయంబు నటింక
మించుచు మిక్కిలి దుర్లభము.

కం. ఏ నరుఁడింద్రియములఁ దా
పాణిగ్రంథులుగ, వజ్రసారమయముగా
ప్రాణస్సముఁ జేయఁ బూనునో
యా నరుఁడు జయింపఁగల్గునా? విషయములన్

(ప్రవేశించి)

దేవతిలకుఁడు :- రాజు కొంచెము మెత్తపడిన వాఁడువలె నున్నాఁడు. కనుక నిదే సమయము. (అని దగ్గఱకుఁజని) ఇఁక దేవి యనుగ్రహింపఁబడుఁగాక. అయ్యో! ఈమెతోడి యిటువంటి ప్రణయసుఖంబును బరిహరింపనేల?

రాజు :- (పాదముల విడిపించికొని)

చ. తమదగు తెల్విఁగోల్పడు వధన్యులనంతన పెట్టి కొంత మో
హము పరిపక్వమౌ కాలఁది నందఱకున్ విరసంబెయౌచుఁదోఁ
చు మెలఁత కాలకూట మధుసూవరసంబుల మేళనంబు చం
దముగనొనర్చు తద్భయముఁదత్సుఖమున్ బురుడింపనెవ్వియున్.

మఱియును.

ఉ. ప్రేంచుఁబటంబు, శ్రీ వెలువరించు; మదంబొనరించుఁ; గాళ్ల ద్రొ
క్కించుఁ; గరంబు రోఁతగలిగించు రతాంతమునందు; నిద్ర మా
యించు; నెడంబు సేయుటకు నెంచునభ్రము ప్రాణబంధులన్;
వంచు జరాతురంబున యువవ్రజమే, నరిగాక నారియే.

భానుమతి :- హో! ఆ యా యొండొరుల పారవశ్యమువలని విలాసంబు లెక్కడికిఁ బోయినవి.

రాజు :-

మ. ప్రియుఁడీతండరుదెంచె; నీప్రియ మెవర్తించుచున్ మునుకే, దృష్టి
వినియడా నీరజవృష్టి; ధీనిస్త్రతమున్ లీయూవు; మన్మథ్యయి
ప్రియతల్ గాఢము; లేందు దానితమై పెయ్యున్ వియోగంబిదే;
వయసన్ వ్యార్థి యుపద్రవంబులివి దుష్పాకప్రణాశంబులే.

దేవతులకుఁడు :- రాజా! యౌవనమును వ్యాధియనుట యెట్లు పొసఁగును?

రాజు :- వినుము.

మ. కొనివచ్చున్ బహుదుష్పథాధ్వరము, వ్యాఘూర్ణింపఁగఁజేయుఁ;
దెచ్చునబోయయూరునితంబగండభ్రూదరోహాభ్యాసత్వ;
మెంతేనిఁ జేయు మదత్తద్వసదుర్వికారమును మిత్రోద్వేగకారంబు
జవ్వనమే యాత్మవినాశరోగ; మిటవల్పంబులే గ్రహాద్యాదులో.

భానుమతి :- (సంవరణము తీసుకొంచి తెరకెదురుగా) ఓసీ! వాసంతికా! కుమారునిం దీసికొనిరమ్ము. వాని నెదుటనుంచి యార్యపుత్రుని మోహమును బోఁగొట్టెదను.

(కుమారుఁడు ప్రవేశించి తల్లిదగ్గఱ నిలుచుండును.)

భానుమతి :- (కుమారుని రాజుముందు నిలిపి కన్నీరు నడఁచికొనుచు) ఆర్యపుత్రా! ఈ బాలుని కేల దిక్కెవ్వరు?

రాజు :- (దుఃఖమై రాగ్యములతోఁ శీఘ్రముగాఁ దనలో)

గీ. వాగ్జాలకు వివేకముల్లలన్ బాపఁజాలి
యున్న వేఁద భావంబు లోక్కఁ గొన్ని
పుత్రుఁడా వీని నన్నింటిఁ ద్రోచు నేవి
యీ మనో వికృతుల గెల్వనెవఁడు తివురు.

దేవతిలకుఁడు :- (కనుఁగొని సంతసముతో) దేవా! దీనికిఁ బ్రత్యుత్తర మిమ్ము.

రాజు :- పరకీయుని గాఢాతుటయందు నా కావశ్యకత యేమున్నది?

ఉ. నా కొడుకంచు బంధువుల నమ్మకమున్ భ్రమమూలకంబు, నే
డా కృతియుండి వేఱయిన యాకృతి పుట్టిన దాత్మ సాక్షిగా,
నేకరణిం దొసంగు మునుపేగల యాత్మ జనించెనంటఁ బో
ని కలిగించె నాత్మ యన నిత్యమునుండి యనిత్యమెట్లగున్.

పోనీ యీ జన్య జనక భావము ఆత్మనిష్ఠమే యందము అయినను,

సీ. దైవమే యెల్ల వానిని బ్రోవవలయు
దైవమే గావకుండిన వేఱెవ్వఁడును
విశ్వరక్షకుఁడే విష్ణు విడిచి, భరిన
బ్రాహ్మణ కుమారుఁ గై కొని వచ్చె నెవఁడు.

దేవతిలకుఁడు :- (పిల్లవానిని జూచి) అయ్యో! పాపము దీనికి,

చ. అనయము వత్సలత్వమున నంతికమున్ జనుదేరఁ బిల్చి చ
ట్టన మెఱయంగ గుచ్చనము దగ్గఱఁ, జైకుటు లెక్కఁజేసి చె
ల్పన తికుతేత బ్రేలు కురులన్ జెయిచేఁ జెయిక త్తి దువ్వుచా
టిన వదనంబు శుద్ధమొనరించు నెవండిఁక బట్టకొంగుచే.

రాజు :- (తనలో) ఇటువంటి సుకుమార చేష్టితము లవని హృదయ
మున కంకుశములగును. (ప్రకాశముగా) మంత్రీ!

సీ. అధిక నిర్మలమైనట్టి యాత్మమునకుఁ
బూతకృతముచేత దర్పణమునకుఁ బోలె
క్షణములోపల నశియించు కలఁత వలన
నిట్టిదగు భావము వలవ నేమియగును.

ఇంతియేకాక,

ఆ.వె. రమణియన్ గుఱుపున రక్త రేతస్సులు
కలియఁ బుట్టి జాలి క్షణికమైన

38



పుత్త్రి పేరఁబరఁగు పురుషుండై పుట్టి
సేవగింపక ముద మావహించు.

దేవతిలకుఁడు :- రాజా! ముఖ్యముగ స్వర్గమునకుఁ బుత్త్రులే హేతువులని మహాత్ములు వారి నాదరింతురు.

రాజు :-

చ. చిరతర దుఃఖకాలములందే సుదయించు; ననంతరంబు త
ద్భరణభయార్త దుఃఖముల బొల్పడఁజేయు,
వినాశముఃఖముల్ వరుసనె వట్టి నశ్వరములన్ త్రిదివాది
సుఖంబులన్ బుధవరులు సహించు నేనియుఁ గడున్.
భావరింపఁ దదేమి యాపదన్.

కనుకనే దుఃఖములనెడి మునుగు దినంబు లెంతకాలము; సుఖంబులనెడి మిడుఁగురుఁ బుర్వులెంత కాలం; బని పెద్దలు పల్కుదురు. మఱియును,

గీ. కడలు కొనిన బ్రహ్మానంద ఘనపయోధి
కణములైన స్వర్గాది సౌఖ్యంబు లనుచు,
నిట్టి తుచ్ఛ సుఖమ్ముల కిష్టపడక
యల్ల శాశ్వతానందము నభిలషింతు.

దేవతిలకుఁడు :- అకటా! దేవర నాశ్రయించియున్న సంపదాదులకు గతి యేమి?

రాజు :-

శా. ఆమోదించును లేఁత నేఁత ఝుము భోగాసక్తునిన్ సంపదల్
గామక్రోధ మదాశ్రయంబులు మిముల్ గైసేయునన్ వీడుచున్

(కృతాంజలియై)

నామీఁదన్ గురుదేవ విప్రులు! దయన్ గావించి మన్నింపుఁడే
రామిన్ వేదనియుక్త జ్ఞానమే పరబ్రహ్మంబునై పేర్చెదన్

భర్తృహరి నిర్వేదము

దేవతిలకుడు :- రాజా! ఇట్లు నిరుపేదవైన నీకు దేహధారణము నైతము దుర్ఘటము.

రాజు :-

ఉ. ఆచ్చట జరించు మాత్రఁ బరులిండ్ల ననేక రసాన్న భోజనం,
బచ్చుపులోంత మెత్తపరపాట, వసించుట చెట్ల నీడలన్,
విచ్చలు విడి తిరుగుటను విశ్రమమున్ రుచిన్ జల్ల వేఁడుముల్
చొచ్చుట గల్గు; శాంతి మెయిఁ జొప్పడు సౌఖ్యములింటఁగల్గునే.

అదియునుగాక, దీని పోషణంబుకై ప్రయాసంబుతోడనుంబని లేదు.

ఉ. ఆయువెదోశణంబు సమయంబగు వేగవహ్నిఝరంబులోఁ
గాయమునుంచ దీయమగుఁ గావున వీక్షణ సేయుదున్ గత
ప్రాయము గా; నివుండినను దాసిన వొక్కవిధంబె కేవలం
బీయది యస్మదాత్మ స్ఫురియించుత నిర్భరసౌఖ్య యుక్తమై

అయినను,

గీ. యముని యానతి రైనప్పుడకట! మనల
విడిచి రాజ్యాది భోగముల్ వెడలునెకద
స్వయముగాఁగ వంచించు నవ్వాని మనమె
యేమి కతమున విడువరాదిపుడు చెపుమ.

శ్రద్ధతో నిది యవగాహనము చేసికొనుము.

ఉ. శిల్ప స్వకీయతూలికను జేకొనకర్త్రి! శక్తి తేశ, సం
కల్ప వికల్పనంబుల జగంబను చిత్రముఁ జిన్నతస్థలిన్
గల్పనఁ జేసెఁ; బల్కుఁడు లోకంద్రిదీ దీర్ఘపు స్వప్నమంచు; న
న్యల్పర మేంద్రజాలమను; చొక్కరులెంత్రు నభఃపురంబుగన్.

గోరక్షనాథుడు :- సెబాసు! శెబాసు! సెబాసు! మోక్షమందిన సర్వజీవంబులందును నీవు పరమోత్కృష్టంబున వర్తించుచున్నావు.

మంత్రీ! మరల కున్న యీతని మరణించి యేమిప్రయోజనము. ఈ రాజపుత్రునికి రాజ్యాభిషేకముగావింపుము. నేను రాజశోకదధీయరక్షణార్థముగా నుండవలయు.

దేవతిలకుఁడు :- (నిట్టూర్చి) మహాత్మా! తమ యాజ్ఞ ప్రకారము చేయుదును.

(భానుమతి దుఃఖముచేత వికలముగా విలపించుచుండును.)

గోరక్షనాథుఁడు :- దేవీ! రాజున కమృతీకరణ సమయంబున మరల నీకు సమాగంబు సిద్ధింపఁగలదు.

(రాజునుద్దేశించి) రాజా! నీ కింకను నేను జేయవలసిన ప్రియంబేమి?

రాజు :- భగవానుఁడా యింతకంటెను ప్రియంబేమియున్నది.

గోరక్షనాథుఁడు :- అయినను ఇది యగుఁగాక.

మ. పరిపూర్ణంబగు సాధుకార్యము; ధరాపాలుండు లోకార్తి సం
హరుఁడై వర్ధిలుఁ; బతపాతమధురంబై శ్రీయుదారాత్ములన్
బరియించున్; నిమఁదోని తెల్విక సుహృత్పాసర్ధంబు రాసాస్వాదమున్
దరకల్ చూపుచునవ్వియుద్భృతమతన్ నారాయణోక్తుల్ గొనున్

(అని యందఱు నిష్క్రమింతురు.)

ఇది అయిదవ యంకము.

894.8132
NAR
Bh

ఇది

శ్రీహరిహర మహాకవి రచితంబై చర్ల నారాయణశాస్త్రిచే
నాంధ్రీకరింపఁబడిన భర్తృహరి నిర్వేదము నాటకంబున
అయిదవ యంకము సర్వము సమాప్తము.